This is an advertisement for information purposes only and not for publication, distribution or release directly or indirectly outside India. This is not an announcement for an offer document. All capitalized terms used and not defined herein shall have the meaning assigned to them in the Letter of Offer dated August 20, 2026 (the "**Letter of Offer**" or "**LOF**") filed with the Securities and Exchange Board of India ("**SEBI**") and the Stock Exchange, namely BSE Limited ("**BSE**" or "**Stock Exchange**").

Please scan this QR code to view the Letter of Offer

CTPL
Ideas Allowed

CONTAINE TECHNOLOGIES LIMITED

Our Company was originally incorporated as a Private Limited Company in the name of ***"Containe Technologies Private Limited"*** on September 16, 2008 under the provisions of the Companies Act, 1956 bearing Corporate Identification Number **U72200TG2008PTC061063** issued by the Registrar of Companies – Andhra Pradesh. Subsequently, our company was converted into Public Limited Company under the provisions of the Companies Act, 2013 and the name of our Company was changed to ***"Containe Technologies Limited"*** vide a fresh Certificate of Incorporation consequent upon conversion from Private Company to Public Company dated March 21, 2022 bearing Corporate Identification Number **U72200TG2008PLC061063** issued by the Registrar of Companies – Hyderabad.

Registered & Corporate office: H. No. 3-13-142/ 341P, 342, Gokul Nagar Marriguda, Mallapur, Hyderabad, Secunderabad, Telangana, India, 500076;
Contact Person: Mrs. Nikitha Sarda, Company Secretary & Compliance Officer; **Tel No:** +91 9177771216
E-Mail ID: cs@containe.in; **Website:** https://www.containe.in/; **Corporate Identity Number:** L72200TG2008PLC061063

OUR PROMOTERS: ANAND KUMAR SEETHALA AND BOTCHA BHAVANI

ISSUE OF UP TO 1,39,88,000 EQUITY SHARES OF FACE VALUE OF ₹10/- (RUPEES TEN ONLY) ("RIGHTS EQUITY SHARES") EACH AT A PRICE OF ₹15/- PER RIGHTS EQUITY SHARE (INCLUDING A PREMIUM OF ₹ 5/- PER RIGHTS EQUITY SHARE) AGGREGATING UP TO ₹ 2,098.20 LAKH(1) ON A RIGHTS BASIS TO THE ELIGIBLE EQUITY SHAREHOLDERS OF OUR COMPANY IN THE RATIO OF 2 RIGHTS EQUITY SHARE FOR EVERY 1 FULLY PAID-UP EQUITY SHARE HELD BY THE ELIGIBLE EQUITY SHAREHOLDERS AS ON THE RECORD DATE, FRIDAY, AUGUST 21, 2026 ("THE ISSUE"). FOR FURTHER DETAILS, KINDLY REFER TO THE CHAPTER TITLED "TERMS OF THE ISSUE" BEGINNING ON PAGE 60 OF THIS LETTER OF OFFER.

BASIS OF ALLOTMENT

The Board of Directors of our Company thanks all its Equity Shareholders and investors for their response to the Issue, which opened for subscription on **MONDAY, AUGUST 31, 2026** and closed on **FRIDAY, SEPTEMBER 25, 2026.** Out of the total 314 Applications for 87,60,000 Right Equity Shares, through the Application Supported by Blocked Amount ("**ASBA**"), 230 Applications for 3,55,000 Right Equity Shares were rejected due to technical reasons as disclosed in the LOF. The total number of valid Applications received were 84 for 84,05,000 Rights Equity Shares, which was 60.09% of the Issue Size. In accordance with the LOF, the Basis of Allotment was finalized on **MONDAY, SEPTEMBER 28, 2026** by the Company, in consultation with the Registrar to the Issue and BSE. The Board of Directors of the Company, passed the resolution on **Monday, September 28, 2026**, took on record the Basis of Allotment and approved the allotment of 84,05,000 Rights Equity Shares to successful applicants. In the Issue, none of the Rights Equity Shares have been kept in abeyance. All valid Applications after rejections of bids received from Non-Eligible Shareholders and technical rejections have been considered for allotment.

1. Information regarding total Applications received:

Category	Applications received		Rights Equity Shares applied for			Rights Equity Shares allotted		
	Number	%	Number	Value (₹)	%	Number	Value (₹)	%
Eligible Equity Shareholders	75	23.89	83,79,000	12,56,85,000	95.65	83,57,000	12,53,55,000	99.43
Renouncees*	239	76.11	3,81,000	57,15,000	4.35	48,000	7,20,000	0.57
Total	**314**	**100**	**87,60,000**	**13,14,00,000**	**100.00**	**84,05,000**	**12,60,75,000**	**100.00**

2. Summary of allotment in various categories are as under:

Applicants	Number of valid applications received	No. of Rights Equity Shares accepted and allotted against Rights Entitlement (A)	No. of Rights Equity Shares accepted and allotted against Additional Rights Equity Shares applied (B)	Total Rights Equity Shares accepted and allotted (A+B)
Eligible Equity Shareholders	74	79,41,000	4,16,000	83,57,000
Renouncees*	10	36,000	12,000	48,000
Total	**84**	**79,77,000**	**4,28,000**	**84,05,000**

** The investors (identified based on DPID & Client ID) whose names did not appear on the list of Eligible Equity Shareholders as on the record date, who held the Rights Entitlements ("REs") as on the Issue Closing Date and have applied for the issue are considered as Renouncees.*

The dispatch of Allotment Advice cum Refund Intimation to the Investors, as applicable, will be completed on or before **Tuesday, September 29, 2026**. The instructions for unblocking of funds of ASBA Applications were issued to SCSBs on **Monday, September 28, 2026.** The listing application has been submitted to BSE on **Monday, September 28, 2026**. The credit of Rights Equity Shares to the respective demat accounts of the allottees in respect of Allotment in the dematerialized form will be completed on or before **Tuesday, September 29, 2026**. For further details, see ***"Terms of the Issue – Allotment Advice or Refund/ Unblocking of ASBA Accounts"*** on page 80 of the LOF. The trading in fully paid-up Equity Shares issued in the Rights Issue shall commence on Stock Exchange under ISIN - INE0M8901010 upon receipt of trading permission. Pursuant to the listing and trading approval granted by Stock Exchange, the Rights Equity Shares Allotted in the Issue is expected to commence trading on Stock Exchange on or about **Wednesday, September 30, 2026.** Further, in accordance with SEBI Master circular bearing reference no. SEBI/HO/CFD/PoD-1/P/CIR/2024/0154 dated November 11, 2024, the request for extinguishment of Rights Entitlements will be sent to NSDL & CDSL on or before **Tuesday, September 29, 2026.**

INVESTORS MAY PLEASE NOTE THAT THE RIGHTS EQUITY SHARES CAN BE TRADED ON THE STOCK EXCHANGE ONLY IN THE DEMATERIALISED FORM.

DISCLAIMER CLAUSE OF BSE (DESIGNATED STOCK EXCHANGE): It is to be distinctly understood that the permission given by BSE Limited should not in any way be deemed or construed that the Letter of Offer has been cleared or approved by BSE Limited, nor does it certify the correctness or completeness of any of the contents of the Letter of Offer. Investors are advised to refer to the full text of the ***"Disclaimer Clause of the BSE"*** beginning on page 57 of the LOF.

REGISTRAR TO THE ISSUE	COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER
CAMEO	**Mrs. Nikitha Sarda,** **Company Secretary & Compliance Officer** H. No. 3-13-142/ 341P, 342, Gokul Nagar Marriguda, Mallapur, Hyderabad, Secunderabad, Telangana, India, 500076; **Tel:** +91 9177771216 **E-mail:** cs@containe.in
CAMEO CORPORATE SERVICES LIMITED **Address:** "Subramanian Building", No. 1, Club House Road, Chennai - 600 002, Tamil Nadu, India **Telephone:** 044 4002 0700 / 2846 0390 **Email:** rights@cameoindia.com **Investor Grievance ID:** investor@cameoindia.com **Website:** www.cameoindia.com/ https://rights.cameoindia.com/travelsandrentals **Contact Person:** Ms. K. Sreepriya **SEBI Registration Number:** INR000003753 **CIN:** U67120TN1998PLC041613	Investors may contact the Registrar to the Issue or our Company Secretary and Compliance Officer for any pre-Issue or post-Issue related matters. All grievances relating to the ASBA process may be addressed to the Registrar to the Issue, with a copy to the SCSB giving full details such as name, address of the Applicant, contact number(s), e-mail address of the sole/ first holder, folio number or demat account, number of Rights Equity Shares applied for, amount blocked, ASBA Account number and the Designated Branch of the SCSB where the Application Forms, or the plain paper application, as the case may be, was submitted by the Investors along with a photocopy of the acknowledgement slip. For details on the ASBA process, see ***"Terms of the Issue"*** beginning on page 60 of the LOF.

THE LEVEL OF SUBSCRIPTION SHOULD NOT BE TAKEN TO BE INDICATIVE OF EITHER THE MARKET PRICE OF THE EQUITY SHARES OR THE BUSINESS PROSPECTS OF THE COMPANY.

For **CONTAINE TECHNOLOGIES LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
Nikitha Sarda
Company Secretary & Compliance Officer

Place: Hyderabad
Date: Monday, September 28, 2026

The Rights Entitlements and the Rights Equity Shares have not been, and will not be, registered under the U.S. Securities Act of 1933, as amended (the "**U.S. Securities Act**") and may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and applicable state Securities Laws. Accordingly, the Rights Equity Shares are only being offered and sold outside the United States in "offshore transactions" as defined in and in reliance on Regulation S under the U.S. Securities Act to Eligible Equity Shareholders located in jurisdictions where such offer and sale is permitted under the laws of such jurisdictions.

Mayur Uniquoters Limited

Corporate Identification Number (CIN): L18101RJ1992PLC006952
Registered Office: Village-Jaitpura, Jaipur-Sikar Road, Tehsil-Chomu, District-Jaipur-303704(Rajasthan), India
Tel. No. 91-1423-224001 **Fax:** 91-1423-224420
E-mail: secr@mayur.biz, **Website:** www.mayuruniquoters.com

SPECIAL WINDOW FOR RE-LODGEMENT OF TRANSFER REQUESTS OF PHYSICAL SHARES

Pursuant to the SEBI Circular HO/38/13/11(2)2026-MIRSD-POD/I/3750/2026 dated January 30, 2026, shareholders are informed that a special window is now open for a period of one year from February 05, 2026 to February 04, 2027, to facilitate transfer and dematerialization (Demat) of Physical Securities which were sold/purchased prior to April 01, 2019. The said special window shall also be available for such transfer requests which were submitted earlier and were rejected/returned/not attended due to deficiency in the documents/process/or otherwise.

Kindly refer to the matrix below with regards to the applicability of lodgement

Execution Date of Transfer Deed	Lodged for transfer before April 01, 2019?	Original Security Certificate Available?	Eligible to lodge in the current window?
Before April 01, 2019	No (it is fresh lodgement)	Yes	Yes
Before April 01, 2019	Yes (it was rejected/ returned earlier)	Yes	Yes
Before April 01, 2019	Yes	No	No
Before April 01, 2019	No	No	No

Further, the following cases will also not be considered under this special window:
- Cases involving disputes between transferor and transferee.
- Securities which have been transferred to Investor Education and Protection Fund (IEPF).

Kindly note that request(s) which are accompanied by original security certificate(s) along with transfer deed(s) and other supporting documents will only be considered under the Special Window.

Further, the securities so transferred shall be mandatorily credited to the transferee only in demat mode and shall be under lock-in for a period of one year from the date of registration of transfer. Such securities shall not be transferred/lien-marked/pledged during the said lock-in period.

Shareholders are requested to re-lodge such cases with the Company's RTA, Latest by February 04, 2027 at **Beetal Financial & Computer Services Pvt. Ltd,** Beetal House, 3rd Floor, 99, Madangir, Behind Local Shopping Centre, Near Dada Harsukhdas Mandir, New Delhi, Delhi 110062.
Tel. : 011 - 29961281 / 29961282 | Fax. : 011 – 29961284
Email: beetal@beetalfinancial.com; beetalrta@gmail.com
Website: www.beetalfinancial.com
This is for your kind information

For Mayur Uniquoters Limited
Kapil Arora
Company Secretary & Compliance Officer
M.No. ACS 57885

Place : Jaipur
Date : September 28, 2026

BN AGROCHEM LIMITED

(FORMERLY BN HOLDINGS LIMITED)
CIN No: L15315MH1991PLC326590
REGD. OFFICE: 217, ADANI, INSPIRE-BKC, SITUATED G BLOCK, BKC MAIN ROAD, BANDRA KURLA COMPLEX, BANDRA EAST, MUMBAI, MAHARASHTRA, 400051
T: +91 22 69123200; |W: www.bnagrochem.com|E: contact@bnagrochem.com

NOTICE OF 1ST EXTRA-ORDINARY GENERAL MEETING (EOGM) FOR THE F.Y. 2026-27

The 1st (First) Extra-Ordinary General Meeting (EOGM) for the F.Y 2026-27 of the members of **BN AGROCHEM LIMITED (Formerly BN HOLDINGS LIMITED) (CIN: L15315MH1991PLC326590)** will be held on Thursday, October 22, 2026 at 12:30 P.M. (IST) through Video conferencing("VC")/ Other Audio Visual Means("OVAM"), to transact the business as set out in the Notice convening the EOGM. The EOGM shall be in compliance with the applicable provisions of Companies Act, 2013 ("the Act") and Rules framed thereunder and SEBI (Listing Obligations &, Disclosure requirement regulations), 2015 read with Circular No. 03/2025 dated September 22, 2025 issued by the Ministry of Corporate Affairs ("MCA"), along with the Circulars issued by the Securities Exchange Board of India ("SEBI"), without the physical presence of the Member at a common venue. Members participating through VC/OVAM facility shall be reckoned for the purpose of quorum under Section 103 of Companies Act, 2013.

In compliance with the Circulars, the notice of the 1st EOGM and other documents required to be attached thereto shall be sent to the members of the Company in electronic mode whose email addresses are registered with the Company/Depository Participant(s). The requirements of sending physical copy of the Notice of 1st (First) EOGM alongwith explanatory statement have been dispensed with vide MCA Circular's and SEBI Circular's. Members are hereby informed that the said 1st EOGM Notice shall also be available on the Company's website at www.bnagrochem.com and on the website of stock exchange i.e. BSE Limited at www.bseindia.com. The company shall be providing facility to members to cast their vote remotely, using electronic voting system("remote e-voting") for participation in EOGM through VC/OVAM facility and remote e-voting during EOGM through Bigshare Services Private Limited.

Notice of EOGM shall include the procedure/instructions for attending EOGM through VC/OVAM, remote e-voting by members holding shares through dematerialize mode and physical mode and for members who have not registered their email addresses. The detail of procedure/instructions shall be provided in Notice of EOGM. The members whose email address are not registered with the Company/Bigshare Services Private Limited (RTA)/Depository Participant may generate login credential by following instructions given in notes to notice of EOGM. Members of the Company under category of Institutional Shareholders are encouraged to attend and participate in the EOGM through VC/OVAM and vote through remote e-voting. The members participating in the EOGM through VC/OVAM facility shall be eligible to vote through remote e-voting system during the EOGM, if not voted through remote e-voting.

Members holding shares either in physical form or in dematerialized form, as on the cut-off date i.e. Friday, October 16, 2026, shall be entitled to cast vote through remote e-voting or attend the meeting through VC/OVAM and cast vote at EOGM. The remote e-voting shall commence on **Monday, October 19, 2026, at 09:00 A.M. (IST) and ends on Wednesday, October 21, 2026 at 5:00 P.M (IST)**. The remote e-voting module shall be disabled by Bigshare Services Private Limited for voting thereafter. Once the vote has been cast by the shareholder through remote e-voting, it cannot be changed. In case if any shareholder casted the vote through remote e-voting and also during e-voting at the EOGM, vote casted through remote e-voting will be considered final and vote casted during e-voting at the EOGM will not be considered.

Member having any query/seeking any information are requested to write/send email to the company at corporate@bn-holdings.com

Manner for registering/updation of e-mail address: -

a) Shareholders holding shares in physical form are requested to register their e-mail id with the Registrar and Share Transfer Agent of the Company by sending the copy of duly signed Form ISR-1 along with details of name, address and folio number and attaching the self-attested copy of PAN card of the member at corporate@bn-holdings.com or to RTA at shwetas@bigshareonline.com.
b) Shareholders holding shares with the Depository Participants are requested to register/update their email addresses with their Depository Participants.

This notice is issued for the information and benefit of all shareholders of the Company in compliance with applicable circulars of the MCA and SEBI.

By order of the Board of Directors
For BN Agrochem Limited
Sd/-
Reetika Mahendra
Company Secretary& Compliance Officer

Place: Mumbai
Date: September 29, 2026

అర్హత లేకున్నా.. మందుల విక్రయాలు!

● డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ రూల్ 65ను కఠినంగా అమలు చేయాలి ● ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : మెడికల్ షాపుల్లో అర్హత కలిగిన రిజిస్టర్డ్ ఫార్మసిస్టుల సమక్షంలోనే మందుల విక్రయాలు, పంపిణీ జరిగేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా పలుచోట్ల యజమానులు, అర్హత లేని వ్యక్తులే మందులు విక్రయిస్తున్నారని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఇది డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ రూల్ 65కు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లాల వారీగా సంబంధిత అసిస్టెంట్ డైరెక్టర్లు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు సంఘం ప్రతినిధులు సోమవారం వినతిపత్రాలు సమర్పించారు. నిబంధనలు ఉల్లంఘించే మెడికల్ షాపులపై తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కోరారు. అర్హత కలిగిన ఫార్మసిస్టుల సర్టిఫికెట్లను కొందరు షాపు యజమానులు అద్దెకు తీసుకుంటున్నారని ఆరోపించారు. పని వేళల్లో రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం కోరింది.

పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానాల్లో ఓటర్ల నమోదు

- ఆన్‌లైన్‌లోనూ నమోదుకు అవకాశం
- నవంబరు 25న ముసాయిదా ఓటర్ల జాబితా
- డిసెంబరు 30న తుది ఓటర్ల జాబితా

హైదరాబాద్, ఆంధ్రప్రభ: మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ల నమోదు ప్రారంభమైంది. ఈ మేరకు సోమవారం ఈసీ నోటిఫికేషన్ జారీ చేసింది. 2026 నవంబరు-1 వరకు డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు పూర్తయిన వారు ఓటర్లుగా నమోదుకు అవకాశం ఉంది. పాత ఓటర్లూ ఫామ్-18 నింపాలి. నవంబర్ 6లోపు ఓటర్ల నమోదుకు అవకాశం ఉంది. నవంబరు 25న ముసాయిదా ఓటర్ల జాబితా, డిసెంబరు 30న తుది జాబితా విడుదల కానుంది. డీఈవోలు, ఈఆర్వోలు, ఏఈఆర్వోల కార్యాలయాల వద్ద ఫారం-18 పత్రాలను అందుబాటులో ఉంచారు. పోస్టుద్వారా కూడా ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు దరఖాస్తులను పంపించవచ్చు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారాకూడా ఫారాన్ని సమర్పించవచ్చు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గడువు 2027-మార్చితో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 17న ఓటర్ల జాబితా షెడ్యూల్‌ను ఎన్నికల అధికారులు విడుదల చేశారు. ఈ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలను ప్రధాన పార్టీలు సవాలుగా తీసుకుంటున్నాయి. ఇప్పటికే ఓటర్ల నమోదుకు చేపట్టాల్సిన వ్యూహాలపై దృష్టి సారించాయి. ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసేవిధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని గ్రామాల వారీగా డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు పూర్తయిన వారిని గుర్తిస్తూ ఓటర్లుగా నమోదు చేయిస్తున్నారు. మండల కేంద్రాల్లో ప్రత్యేక ల్యాప్‌టాప్‌లతో శిబిరాలను ఏర్పాటుచేసి ఆన్‌లైన్‌లో వారి పేర్లను నమోదు చేయిస్తున్నారు. చాలామంది పట్టభద్రులు ఆన్‌లైన్ ద్వారా ఓటరు నమోదు వైపు మొగ్గు చూపుతున్నారు. ఆన్‌లైన్‌లో ఫారం-18 నింపిన తర్వాత ప్రింట్ తీసి స్థానిక ఎన్నికల అధికారులకు ఆ పత్రాలను అందించాల్సి ఉంటుంది. మరోవైపు ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వారికి ఈఆర్వో, డీఈవో కార్యాలయాల్లో పత్రాలను అందుబాటులో ఉంచామని ఎన్నికల నమోదు అధికారులు పేర్కొన్నారు.

రేపే సిరిసిల్లకు సీఎం రేవంత్

- సీఎం హోదాలో తొలిసారి పర్యటన
- భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ విస్తృత ఏర్పాట్లు
- జిల్లాలో రూ.345.78 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- వేములవాడలో యంగ్ ఇండియా స్కూల్‌కు పునాదిరాయి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ముఖ్యమంత్రి హోదాలో సిరిసిల్ల నియోజకవర్గంలో తొలిసారిగా సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం పర్యటించనున్నారు. పార్టీ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. సీఎం సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు రాష్ట్ర మంత్రులు పిలుపునిచ్చారు. సిరిసిల్లలో జరిగిన సన్నాహక కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే లేకపోవడంతో గతంలో పార్టీ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొన్నారని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 1999 నుంచి పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలు, సీఎం రేవంత్‌పై అనేక కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలు, నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.



సీఎం హోదాలో తొలిసారి సిరిసిల్లకు

ప్రతిపక్ష నేతగా మూడుసార్లు సిరిసిల్ల గడ్డపై అడుగు పెట్టిన రేవంత్‌రెడ్డి.. ఫస్ట్ టైం సీఎం హోదాలో బుధవారం సిరిసిల్ల నియోజకవర్గానికి వెళ్తున్నారు. సిరిసిల్ల రగుడు బైపాస్ సమీపంలో బహిరంగ సభ నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ పర్యటనలో రేవంత్ రెడ్డి రూ.345.78 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేయనున్నారు. వస్త్ర ఉత్పత్తి నిలయంగా పేరొందిన సిరిసిల్లలో నేతన్నల సంక్షేమం, అభివృద్ధి, మహిళల సాధికారతతోపాటు విద్య, మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. చేనేత, పవర్‌లూమ్ వస్త్ర ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు ఈ నేతన్న బజార్ ఉపయోగపడనుంది. ప్రధానంగా సిరిసిల్లలో సాంచాలపై ఉత్పత్తి చేసే పెట్టికోట్, పాలియెస్టర్ వస్త్రాల మార్కెటింగ్‌కు వీలుగా ఈ నేతన్న బజార్‌ను ఏర్పాటు చేయాలని సీఎం ఇప్పటికే అధికారులను ఆదేశించారు. సిరిసిల్లతోపాటు వేములవాడలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేయనున్నారు. పెద్దూరులో 18 ఎకరాల్లో ప్రతిపాదించిన ఈ విద్యా సముదాయంలో 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు సుమారు 2,600 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా 64 తరగతి గదులు, డార్మిటరీలు, డైనింగ్ బ్లాక్, క్రీడా మైదానాలు తదితర సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. సిరిసిల్ల, కోనరావుపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తారు. ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు తరగతి గదులు, ల్యాబ్‌లు, డైనింగ్ హాళ్లు, క్రీడా సదుపాయాలు, ఐటీ మౌలిక వసతులతో వీటిని అభివృద్ధి చేయనున్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా రూ.99.40 కోట్ల పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. సిరిసిల్ల, వేములవాడలో రెండు ఆర్డీవో కార్యాలయాలు, తంగళ్లపల్లి, వీర్నపల్లి, వేములవాడ రూరల్, రుద్రంగిలో నాలుగు తహసీల్దార్ కార్యాలయాలు, వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేయనున్నారు. రుద్రంగిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు, అనుబంధ యూనిట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. పెద్దూరులో నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవన్‌ను సీఎం ప్రారంభించనున్నారు. సిరిసిల్లలో కొత్త నేతన్న బజార్ ఏర్పాటు సైతం ముఖ్యమంత్రి పర్యటనలో కీలక అంశంగా ఉండనుంది.

పారాక్వాట్‌పై కేంద్రం నిషేధం

● మనుషులు, జంతువులకు ప్రమాదకరమని ఈ నిర్ణయం
● రిజిస్ట్రేషన్లు రద్దు చేసిన కేంద్రం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రైతులు, వ్యవసాయ రంగంలో వినియోగించే పారాక్వాట్ డైక్లోరైడ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మనుషులు, జంతువులకు పారాక్వాట్ డైక్లోరైడ్ ప్రమాదకరమని తేలడంతో దాని రిజిస్ట్రేషన్‌పై నిషేధం విధించింది. దేశంలో పారాక్వాట్ డైక్లోరైడ్ రిజిస్ట్రేషన్‌ను తక్షణమే నిలిపివేస్తూ కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కీటకనాశక చట్టం-1968లోని సెక్షన్ 27(2), సెక్షన్ 28 కింద కేంద్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులను జారీ చేసింది. పారాక్వాట్ డైక్లోరైడ్ వినియోగం వల్ల మనుషులు, జంతువులకు ప్రమాదం ఉందని, అందువల్ల తక్షణ చర్యలు తీసుకోవడం అవసరమని కేంద్రం స్పష్టం చేసింది. కీటకనాశక చట్టంలోని సెక్షన్ 9 కింద ఇప్పటికే జారీ చేసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు కూడా అదే తేదీ నుంచి రద్దయినట్లుగా పరిగణించనున్నట్లు కేంద్రం పేర్కొంది. రిజిస్ట్రేషన్ కమిటీ ఇప్పటికే జారీ చేసిన ధృవపత్రాలను వెనక్కి తీసుకోవాలని ఆదేశించింది. పారాక్వాట్ డైక్లోరైడ్ తయారీ, దిగుమతి, రవాణా, పంపిణీ, విక్రయం, వినియోగాన్ని నిషేధించాలనే ఉద్దేశాన్ని కేంద్ర ప్రభుత్వం తొలుత జూలై 10, 2026న నోటిఫికేషన్ ద్వారా ప్రకటించింది. ఆ నోటిఫికేషన్‌పై ప్రభావిత వ్యక్తుల నుంచి అభ్యంతరాలు, సూచనలు కోరింది. గెజిట్ ప్రతులు జూలై 13న ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. అనంతరం అందిన అభ్యంతరాలు, సూచనలను ప్రభుత్వం పరిశీలించింది. కేంద్రం నియమించిన నిపుణుల కమిటీ సిఫారసులను పరిశీలించిన అనంతరం, కీటకనాశక రిజిస్ట్రేషన్ కమిటీతో సంప్రదింపులు జరిపి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

స్వాగతించిన రైతు కమిషన్

పారాక్వాట్ డైక్లోరైడ్‌పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాన్ని తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి స్వాగతించారు. మానవులు, జంతువులకు పారాక్వాట్ డైక్లోరైడ్ వినియోగం ప్రమాదకరమని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతుల భద్రత, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చే అంశంగా అభివర్ణించారు. కేంద్ర ఉత్తర్వుల అమలుకు తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషన్ కోరింది.

పకడ్బందీగా ఆయిల్‌పామ్ గెలల సేకరణ

● రైతులకు ఇబ్బందులు రానీయొద్దు
● అక్రమాలకు పాల్పడితే అధికారులపై కఠినచర్యలు ● వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణను మరింత వేగవంతం చేయడంతోపాటు, ఆయిల్‌పామ్ రైతులకు మొక్కల సరఫరా నుంచి గెలల సేకరణ వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయిల్ ఫెడ్ కార్యాలయానికి మంత్రి ఆకస్మికంగా చేరుకున్న సమయంలో కింది స్థాయి సిబ్బంది విధులకు హాజరైనప్పటికీ, అడ్మినిస్ట్రేటివ్ విభాగానికి చెందిన కొంతమంది సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరుకాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి సమయపాలనతో విధులు నిర్వహించాలని, రైతులకు సంబంధించిన కార్యక్రమాల్లో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. అనంతరం ఆయిల్ ఫెడ్ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, రైతులకు మొక్కల సరఫరా, నర్సరీల నిర్వహణ, డ్రిప్ వ్యవస్థల ఏర్పాటు, ఆయిల్‌పామ్ కర్మాగారాల పనితీరు, గెలల సేకరణ, రైతులకు అందుతున్న సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగు విస్తరణను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోందని తెలిపారు. రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం అందించడంతో పాటు రాష్ట్రంలో ఆయిల్‌పామ్ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణను సంవత్సరానికి 2 లక్షల ఎకరాల చొప్పున విస్తరించాలనే లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ చేరుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ఆయిల్‌పామ్ నర్సరీల్లో ప్రస్తుతం ఉన్న మొక్కల వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 45 నర్సరీల్లో 47 లక్షల ఆయిల్ పామ్ మొక్కలు పెంచుతున్నామని, వీటిలో 9.50 లక్షల మొక్కలు పంపిణీ కోసం అందుబాటులో ఉన్నాయని, వచ్చే మూడు నెలల్లో మరో 12 లక్షల మొక్కలు అందుబాటులోకి వస్తాయని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సంవత్సరంలో ఇప్పటికే 17.50 లక్షల ఆయిల్ పామ్ మొక్కలు పంపిణీ చేసినట్టు తెలిపారు. అదేవిధంగా ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లుల పనితీరుపై మంత్రి సమీక్షించారు. అశ్వరావుపేట, అప్పారావుపేట, నర్మెట్టలోని ప్రాసెసింగ్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణంలో ఉన్న 6 ఆయిల్ పామ్ మిల్లుల పనులు త్వరితగతిన పూర్తిచేసి, వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆయిల్ పామ్ సాగుకు డ్రిప్ వ్యవస్థ అత్యంత కీలకమైనదని మంత్రి తుమ్మల తెలిపారు. పనితీరు బాగాలేని ఆయిల్‌పామ్ కంపెనీలకు కేటాయించిన జిల్లాలను రద్దు చేసి, ఇతర సమర్థవంతమైన కంపెనీలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గత రెండు మూడు రోజులుగా ఆయిల్‌పామ్ గెలల సేకరణకు సంబంధించి సేకరణ కేంద్రాల అవకతవకలపై మంత్రి తుమ్మల ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయిల్ ఫెడ్‌తోపాటు ఉద్యానశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులనుకూడా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల తెలిపారు.

రబీలో 15 శాతం పెరగనున్న శనగ

జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ ప్రగతి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఈ ఏడాది రబీ కాలానికి చేపట్టిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణను జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రదర్శించింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని పూసా కాంప్లెక్స్ వేదికగా సోమ, మంగళవారాల్లో జరుగుతున్న జాతీయస్థాయి వ్యవసాయ సదస్సు-2026లో వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్రమోహన్, సంచాలకులు డాక్టర్ బి. గోపి, ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ భాషతోపాటు వ్యవసాయ, ఉద్యానవనశాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు సదస్సులో పాల్గొన్నారు. స్వయంసమృద్ధి-పంటల వైవిధ్యీకరణ-ఉత్పత్తి వృద్ధి, సుస్థిర-వాతావరణ అనుకూల వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయం-మౌలిక సదుపాయాలు-రిస్క్ నిర్వహణ అనే మూడు ప్రధాన ఇతివృత్తాలపై రాష్ట్రంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించింది. రబీ 2026-27లో పప్పుధాన్యాల సాగును లక్ష ఎకరాలకు విస్తరించే లక్ష్యంతో 29,009 క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. శనగ సాగు విస్తీర్ణాన్ని 15 శాతం, పెసర, మినుము సాగును ఐదేసి శాతం పెంచేలా కార్యాచరణ రూపొందించారు. జాతీయ వంటనూనెల మిషన్-నూనెగింజల కింద రబీలో 20,490 హెక్టార్లలో సాగుకు 28,680 క్వింటాళ్ల విత్తనాలను విలువ గొలుసు క్లస్టర్ల ద్వారా పంపిణీ చేయనున్నారు. గత ఏడాది ఈ కార్యక్రమం ద్వారా 40,939 మంది రైతులు లబ్ధి పొందారు. రబీ 2026-27లో 78.73 లక్షల ఎకరాల సాగుకు 18.78 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా, 20.30 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

నకిలీ విత్తనాల నియంత్రణలో తెలంగాణ అనుసరిస్తున్న చర్యలను కూడా సదస్సులో వివరించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు పీడీ చట్టాన్ని వినియోగించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ చేపట్టిన చర్యలను ప్రస్తావించారు. సాథి పోర్టల్ అమలులో భాగంగా విత్తన సంచులకు క్యూఆర్ కోడ్ ట్యాగింగ్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా జాతీయ సహజ వ్యవసాయ మిషన్ కింద రాష్ట్రంలో 617 క్లస్టర్లలో 77,125 మంది రైతులు భాగస్వాములయ్యారని అధికారులు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణను మరింత విస్తరించేందుకు 2026-27లో రూ.147.91 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 15 నాటికి డీబీటీ పోర్టల్‌లో రాష్ట్రాన్ని చేర్చే ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

ఓటమి భయంతోనే ఈసీపై కాంగ్రెస్ ఆరోపణలు

● ఆ పార్టీది రాజకీయ దివాళాకోరుతనం
● బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థలైన ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ విమర్శించారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన ర్యాలీ.. ఆ పార్టీ రాజకీయ నైరాశ్యానికి, దివాళాకోరుతనానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటాలు చేస్తే అక్రమ అరెస్టులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. రాజ్యాంగ బద్ధమైన ఎన్నికల కమిషన్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ నిర్వహించిన ర్యాలీ విషయంలో మాత్రం పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని సుభాష్ ఆరోపించారు. ప్రతిపక్షాలపై ఉక్కుపాదం మోపుతూ, తమ రాజకీయ చర్యలకు పోలీసులను కవచంగా ఉపయోగించుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నిన్నటివరకు 'ఓట్ చోరీ', 'సీట్ చోరీ' అంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేశారని, ఇప్పుడు 'రాజ్యాంగం చోరీ' అంటూ కొత్త నినాదాన్ని అందుకుని స్వతంత్ర వ్యవస్థలపై బురద జల్లుతున్నారని విమర్శించారు. సర్ ప్రక్రియపై సుప్రీంకోర్టు విచారణ జరిపిన విషయాన్ని, అభ్యంతరాలు ఉన్న వారు దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం గడువు పొడిగించిన అంశాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తించాలని సూచించారు. ఓటమి భయంతోనే ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారని సుభాష్ అన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు, అనర్హత వేటు వంటి అంశాలను ప్రస్తావిస్తూ.. ఫిరాయింపుదారులను వెంట పెట్టుకుని కాంగ్రెస్ నేతలు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు. పరిపాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం నిరసనల పేరుతో రాజకీయ నాటకాలకు తెర లేపుతోందని సుభాష్ విమర్శించారు. ఎన్నికల కమిషన్ వంటి స్వతంత్ర రాజ్యాంగ సంస్థలపై ఆరోపణలు చేయడం, ప్రధాని నరేంద్ర మోదీపై నిరాధార విమర్శలు చేయడాన్ని తెలంగాణ ప్రజలు సహించరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఎన్.వి. సుభాష్ పేర్కొన్నారు.

బిల్లుల కోసం కాంట్రాక్టర్ల డిమాండ్

భట్టి ఛాంబర్ ముందు ఆందోళన

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ చిన్న కాంట్రాక్టర్లు, విశ్రాంత ఉద్యోగులు సోమవారం తెలంగాణ సచివాలయంలో ఆందోళనకు దిగారు. ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఛాంబర్ ఎదుట బైఠాయించి.. 'మా బిల్లులు ఇస్తారా.. ఇవ్వరా?' అంటూ నినాదాలు చేశారు. పనులు పూర్తిచేసి ఏళ్లు గడుస్తున్నా బిల్లులు విడుదల చేయడం లేదని చిన్న కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ విరమణ ప్రయోజనాలు, ఇతర పెండింగ్ చెల్లింపుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగినా స్పందన లేదని విశ్రాంత ఉద్యోగులు ఆరోపించారు. ఆర్థిక మంత్రి లేదా ఉన్నతాధికారులతో మాట్లాడే అవకాశం కల్పించే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు. ఆందోళనకారులను నిలువరించేందుకు భద్రతా సిబ్బంది, పోలీసులు ప్రయత్నించడంతో వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. బిల్లుల విడుదలకు గడువు ప్రకటించాలని, చిన్న మొత్తాల బిల్లులకు ప్రాధాన్యం ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీంతో సచివాలయ ప్రాంగణంలో కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.